# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 98 ప్రకాశం, గురువారం 08- 01 - 2026 పేజీలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్


తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జిలు
- నియోజక వర్గ ఇన్‌చార్జిలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349

క్రైమ్ కౌంటర్ న్యూస్..మార్కాపురం జిల్లా...పచ్చగా ఉన్న కాపురం ముక్కలు అవ్వాలన్నా...కారణం మద్యం...మద్యం మత్తు ఎంత పని చేసిందయ్యా... తాగొచ్చితరచూ గొడవ పడుతున్నాడని...భరించలేక కట్టుకున్న భార్య,కూతురు...హత్యచేశారు!

గిద్దలూరు మండలం దంతరపల్లె గ్రామం లో దారుణం జరిగింది.కట్టుకున్న భర్త హరిని భార్య లక్ష్మ, వారి కూతురు జోత్స్నతో కలిసి హతమార్చింది.రాత్రి మద్యం సేవించి వచ్చిన హరి భార్యతో గొడవ పెట్టుకున్నాడు. మాటామాట పెరిగి ఈ గొడవ ఘర్షణకు దారితీసింది. ఈ ఘటనకు సంబంధించి సమాచారం అందుకున్న పోలీసులు, సంఘటనాస్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు....

## రోడ్డు భద్రత వారోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే...





క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా... 38వ జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని స్థానిక ఎస్వీకెపి కళాశాల నుండి కంభం కూడలి వద్దకు బైక్ ర్యాలీ ప్రారంభించి, అనంతరం స్వయంగా బుల్లెట్ బండి నడిపి ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి... ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి చందన, డి.ఎస్.పి నాగరాజు, ఎం వి ఐ మాధవరావు, సీఐ సుబ్బారావు ఎస్సైలు, మోటారు వాహన దారులు పాల్గొన్నారు....


## శ్రీ గోదా దేవి అమ్మవారికి సారె సమర్పణ



క్రైం కౌంటర్ ప్రతినిధి టి. నాగ బ్రహ్మాం కందుకూరు రూరల్ ,పట్టణంలో పెద్ద బజారులో ఉన్న శ్రీ వేణుగోపాలకృష్ణ ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా బుధవారం ఆలయ ప్రెసిడెంట్ గొల్ల వెంకన్న ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహిళలు, భక్తులందరూ కలిసి శ్రీ గోదా దేవి అమ్మవారికి వైభవంగా సారెను బుధవారం సమర్పించారు. ఉదయం అన్నా కాంటీన్ వద్ద ఉన్న అశ్వద్ధ నారాయణ వృక్షం వద్ద ఆలయ అర్చకులు పవన్ స్వామి ప్రత్యేక పూజలను నిర్వహించి అక్కడి నుంచి ఊరేగింపుగా బ్యాంకు బజార్ మీదుగా శ్రీ వేణుగోపాలకృష్ణ ఆలయం నకు మహిళలు పెద్ద ఎత్తున అమ్మవారికి సారె సమర్పించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించి, విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ఆ విద్యార్థులు బడికి వెళ్లాలంటే 3 నుంచి 5 కిలోమీటర్లు నడవాల్సిందే ..

బస్సు వసతి కల్పించాలని గ్రామస్తుల అర్జీని పరిష్కరించని అధికారులు




పామూరు, జనవరి 7, క్రైం కౌంటర్ మార్కాపురం జిల్లా పామూరు మండలం మార్కొండాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బడికి వెళ్లాలంటే 3 నుంచి 5 కిలోమీటర్లు నడవాల్సిందేనని విద్యార్థిని తల్లిదండ్రులు, గ్రామస్తులు తెలిపారు. ఆ పాఠశాల యందు 145 మంది విద్యార్థులు చదువుతున్నారు. ముఖ్యంగా మార్కొండాపురం, భూమిరెడ్డిపల్లి, నిమ్మ చెట్లపల్లి గ్రామాల నుండి విద్యార్థులు బస్సు వసతి లేక 3 నుండి 5 కిలోమీటర్లు అనునిత్యం నడుస్తూ వస్తుంటారు. బస్సు వసతిని కల్పించాలని గ్రామస్తులు ఇప్పటికే ఆర్టీసీ అధికారులకు అర్జీ పెట్టుకున్న ఇంతవరకు సంబంధిత అధికారులు పరిష్కరించలేదని తెలిపారు. పాఠశాల అభివృద్ధి చెందాలన్న, విద్యార్థులకు మౌలిక వసతుల కల్పనల లో భాగంగా విద్యార్థులకు భూమిరెడ్డిపల్లి స్టేజి నుంచి నిమ్మచెట్లపల్లి, భూమిరెడ్డిపల్లి, మార్కొండ పురం మీదుగా ఉదయం 8 గంటలకు మరియు సాయంత్రం 4 గంటలకు బస్సు ఏర్పాటు చేయాలని విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించి విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు బాటలు వేయాలని గ్రామస్తులు కోరారు.

## గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయండి. మాజీ ఎమ్మెల్యే కదిరి



విశాఖపట్నం/పామూరు, జనవరి 7, క్రైం కౌంటర్ గ్రామ స్థాయి నుండి కార్యకర్తలు కష్టపడి వైసీపీ పార్టీ ని బలోపేతం చేయాలనీ మాజీ ఎమ్మెల్యే విశాఖపట్నం పార్లమెంట్ పరశీలకులు కదిరి బాబురావు అన్నారు.

బుధవారం విశాఖపట్నం లోని వైసీపీ కేంద్రకార్యాల్యంలో జిల్లా సమన్వయ కమిటీ సమావేశం జిల్లా పార్టీ అధ్యక్షుడు కె కె రాజు అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమం లో పార్లమెంట్ పరశీలకులు మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల ప్రకారం రాబోయే 45 రోజుల పరిధిలో పార్టీ సంస్థాగత కమిటీ ల నిర్మాణ కార్యక్రమాన్ని గ్రామ, వార్డు, డివిజన్ స్థాయిలో పార్టీ కమిటీ లు పూర్తి చేయాలన్నారు .సమర్థవంతమైన నాయకుల్ని ఎన్నుకోవాలని ఈ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.రాబోయే స్థానికసంస్థల ఎన్నికల్లో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు, నాయకులకు సముచిత అవకాశాలు కలిపిస్తామని తెలిపారు.కూటమి ప్రభుత్వం చేసే అరాచక పాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్ళాలని సూచించారు .ఈ కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే లు వాసుపల్లి గణేష్,టి. విజయకుమార్, సిహెచ్ వెంకటరామయ్య ఎమ్మెల్సీ కుంభ రవి,నియోజకవర్గ సమన్వయ కర్తలు టీఎస్ దేవన్ రెడ్డి,మొల్లి అప్పారావు, మజ్జి సిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ప్రజలకు ప్రభుత్వం గుడ్‌న్యూస్.. సంక్రాంతికి కానుక అదిరిపోయింది

క్రైం కౌంటర్ న్యూస్ : సంక్రాంతి వేళ ఇంటికెళ్లేవారికి ఏపీఎస్ఆర్టీసీ భారీ గుడ్‌న్యూస్ తెలిపింది. భారీ ఎత్తున ప్రత్యేక బస్సులను ప్రవేశపెట్టింది. ప్రైవేట్ బస్సుల్లో అధిక ఛార్జీలు ఉండటంతో ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు ఈ సారి భారీగా ప్రత్యేక బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చింది. దీంతో తక్కువ ధరలో ప్రయాణికులు సొంతూళ్లకు వెళ్లవచ్చు. ప్రత్యేక బస్సుల్లో గతంలో కాస్త అధిక చార్జీలు ఆర్టీసీ అధికారులు వసూలు చేసేవాళ్లు. కానీ ఈ సారి ప్రత్యేక బస్సుల్లో ఛార్జీలు పెంపు లేదు. సాధారణ ఛార్జీలే అమల్లో ఉంటాయని ఏపీఎస్ఆర్టీసీ ప్రకటించింది. ప్రభుత్వ సూచనతో ఆర్టీసీ ఈ నిర్ణయం తీసుకుంది. ప్రయాణికులకు ఇది పెద్ద శుభవార్తగా చెప్పవచ్చు. ప్రైవేట్ బస్సుల్లో వెళ్లాలంటే వేలకు వేలు పెట్టాల్సి వస్తుంది. దీని వల్ల ప్రయాణ ఖర్చు ఎక్కువవుతుంది. అదే ఆర్టీసీ బస్సుల్లో తక్కువ ఛార్జీల ఉండటంతో ప్రయాణ ఖర్చులు ఆదా కానున్నాయి.

ఈ సారి 8,432 ప్రత్యేక బస్సులు

ఈ సారి సంక్రాంతికి ఏకంగా 8,432 ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు ఏపీఎస్ఆర్టీసీ ప్రకటించింది. వీటిల్లో 2,432 బస్సులను హైదరాబాద్, చెన్నై, బెంగళూరు నుంచి నడపనున్నారు. ఇక మిగతా 71 శాతం బస్సులను ఏపీలోని పట్టణాలు, గ్రామాల మధ్య తిప్పనుంది. సంక్రాంతి పండుగ ముందు రోజుల్లో 3,857 స్పెషల్ బస్సులను నడపనుండగా.. వీటిల్లో 3,500 బస్సులు ఏపీలోని వివిధ ప్రాంతాల మధ్య సర్వీసులు అందించనున్నట్లు ఏపీఎస్ఆర్టీసీ అధికారులు తెలిపారు. హైదరాబాద్‌కు 240 ప్రత్యేక బస్సులు నడపనుండగా.. ఇక చెన్నైకు 15 స్పెషల్ బస్సులు తిప్పనున్నారు. అటు బెంగళూరుకు 102 బస్సులను తిప్పనున్నట్లు ఏపీఎస్ఆర్టీసీ ప్రకటించింది. ప్రత్యేక బస్సుల్లో సాధారణ ఛార్జీలు అమలు ఏపీలో స్త్రీ శక్తి పేరుతో మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రభుత్వం



అమలు చేస్తోంది. దీన వల్ల ఇప్పటికే బస్సుల్లో రద్దీ పెరగ్గా.. పండక్కి రద్దీ మరింత పెరగనుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలో పండక్కి ప్రత్యేక బస్సులను పెద్ద మొత్తంలో తిప్పనున్నారు. ఇక పండక్కి సొంతూళ్లకు వెళతారు గనుక పట్టణాలు, సిటీల నుంచి గ్రామాలకు కనెక్టివిటీ ఉండేలా ఎక్కువ బస్సులను తిప్పనున్నారు. రద్దీ ఎక్కువగా ఉండే గ్రామాలు, పట్టణాలు, మండలాల మధ్య ఏకంగా 6 వేల ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. ఈ బస్సుల్లో ఎలాంటి అధిక ఛార్జీలు ఉండవని, సాధారణ ఛార్జీలే ఉంటాయని తెలిపారు. సాధారణంగా ప్రతీసారి స్పెషల్ బస్సుల్లో ఎక్కువ ఛార్జీలు వసూలు చేసేవాళ్లు. ఈ సారి వాటిని అమలు చేయకోవడం ప్రయాణికులకు శుభవార్తగా చెప్పవచ్చు. ఇటు తెలంగాణ ఆర్టీసీ కూడా హైదరాబాద్ నుంచి ఏపీలోని పలు ప్రాంతాలకు ప్రత్యేక బస్సులను నడుపుతోంది. అలాగే తెలంగాణలోని వివిధ ప్రాంతాల మధ్య స్పెషల్ బస్సులను ప్రవేశపెట్టింది.

## 'వెనిజులాతో మాకు మంచి సంబంధాలున్నాయి': మదురో అరెస్టుపై తొలిసారి స్పందించిన భారత్



క్రైం కౌంటర్ న్యూస్ :వెనిజులా మాజీ అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా సైన్యం బంధించిన ఘటనపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. లక్సెంబర్గ్ పర్యటనలో ఉన్న భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఈ పరిణామాలపై స్పందిస్తూ.. వెనిజులాలో శాంతియుత పరిస్థితులు నెలకొనాలని ఆకాంక్షంచారు. చర్చల ద్వారానే సమస్యలను పరిష్కరించుకోవాలని ఇరు పక్షలకు ఆయన విజ్ఞప్తి చేశారు. వెనిజులాతో భారత్ అనుబంధం..వెనిజులాతో భారత్‌కు దశాబ్దాలుగా అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయని జైశంకర్ గుర్తు చేశారు. ఆ దేశ ప్రజల భద్రత, శ్రేయస్సు తమకు అత్యంత ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. కారకాస్‌లో ఉన్న భారత రాయబార కార్యాలయం అక్కడ నివసిస్తున్న భారతీయులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని వివరించారు. ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో భారతీయులు ఎవరూ అత్యవసరం అయితే తప్ప వెనిజులాకు ప్రయాణించ వద్దని ప్రభుత్వం అడ్వైజరీ జారీ చేసింది.జనవరి 3వ తేదీ రోజు అమెరికా డెల్టా ఫోర్సెస్ కారకాస్‌పై దాడి చేసి నికోలస్ మదురో, ఆయన భార్య సిలియా ఫ్లోరెస్‌ను బంధించి వాషింగ్టన్‌కు తరలించింది. వారిపై నార్కో-టెర్రరిజం, డ్రగ్ ట్రాఫికింగ్ వంటి తీవ్రమైన ఆరోపణలను మోపింది. సోమవారం న్యూయార్క్ కోర్టులో హాజరైన మదురో.. తనపై వచ్చిన ఆరోపణలను తోసిపుచ్చారు. తాను అమాయకుడినని, తనను అమెరికా అపహరించిందని చెప్పారు. తాను వెనిజులా చట్టబద్ధమైన అధ్యక్షుడినని పేర్కొంటూ.. తనను తాను యుద్ధ ఖైదీగా ప్రకటించుకున్నారు.మరోవైపు మెక్సికోకు చెందిన సినలోవా కార్టెల్, కొలంబియా ఫార్క్ తిరుగుబాటుదారులతో కలిసి మదురో కొకైన్ అక్రమ రవాణాకు సహకరించారని అమెరికా ప్రాసిక్యూటర్లు ఆరోపిస్తున్నారు. 2000వ సంవత్సరం నుంచి ఆయన నేర కార్యకలాపాల్లో ఉన్నారని వాషింగ్టన్ పేర్కొంది. అయితే మదురో ఈ ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. వెనిజులాలో ఉన్న అపారమైన చమురు నిల్వలపై కన్నువేసిన అమెరికా.. వాటిని దక్కించుకునేందుకే తనను టార్గెట్ చేసిందని మండిపడ్డారు. వెనిజులాలో ప్రజాస్వామ్యం పునరుద్ధరణ పేరుతో అమెరికా చేస్తున్న ఈ చర్యలు ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో పెద్ద చర్చకు దారితీశాయి.

## దారపనేని ని మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీజీబీ మేనేజర్



**పామూరు, జనవరి 7, క్రైం కౌంటర్** కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ను బుధవారం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ఇల్లూరి గోపాల్ రెడ్డి పామూరు పట్టణంలోని దారపనేని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ బ్యాంకు అభివృద్ధికి సహకరించాలని, డిపాజిట్ల ద్వారా నగదు జమ చేయాలని కోరారు. స్పందించిన దారపనేని ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని, సకాలంలో రైతులకు పంట రుణాలు ఇచ్చే విధంగా చూడాలని దారపనేని పేర్కొన్నారు. అనంతరం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, మోపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు యరశింగు రాయుడు మేనేజర్ ఇల్లూరి గోపాల్ రెడ్డిని సన్మానించారు.

## గుండవరపు నర్సింహారావు కుటుంబాన్ని పరామర్శ..

### ఎంఎల్సి తూమాటి మాధవరావు




**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు**, పట్టణంలోని లోనీ శివాజీ షూమార్ట్ అధినేత గుండవరపు నరసింహారావు పెద్ద కుమారుడు శివాజీ ఇటీవల ఒక యాక్సిడెంట్ లో కనుమూసిన విషయం విధితమే. ఈ విషయం తెలుసుకున్న ఉమ్మడి ప్రకాశం జిల్లా శాసనమండలి సభ్యులు తూమాటి మాధవరావు నర్సింహారావు కుటుంబ సభ్యులను బుధవారం అవును పరామర్శించారు.

## దేశమంతా మార్మోగిన నినాదం 'జైశ్రీరామ్'



**క్రైం కౌంటర్ న్యూస్ :** భీమవరంటౌన్, జనవరి 7: దేశమంతా మార్మోగిన నినాదం జైశ్రీరామ్ నామ మంత్రమని, సంగీత పితామహుడు త్యాగరాజు 95 కోట్ల నారాయణ జపం చేసి సీతారామచంద్రుల దర్శనం పొందిన భాగవత ఉత్తముడని మహా సహస్రావధాని డాక్టర్ గరికిపాటి నరసింహారావు అన్నారు. భీమవరం త్యాగరాజ భవనంలో జరుగుతున్న త్యాగరాజ ఆరాధనోత్సవాల్లో భాగంగా రామాయణంపై ఆయన ప్రవచనం గావించారు. శ్రీరామ దర్శనం పొంది భగవంతుడున్నాడన్న సత్యాన్ని చాటిన నిష్కర్మయోగి అని, తెలుగు భాష తీయదనాన్ని, సాహితీ పరిమళాలను విశ్వవ్యాప్తం చేసిన ధన్యజీవి అని, మోక్ష సాధన మార్గాల్లో సంగీతం ఒకటని తలచి తన సంకీర్తనల ద్వారా భగవంత చేరువై మోక్ష ప్రాప్తి పొందిన మహనీయులు త్యాగరాజ స్వామి అని అన్నారు. తొలుత చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు పులఖండం కోటేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేశారు. కార్యక్రమంలో ఉద్దరాజు కాశీ విశ్వనా?థరాజు, డాక్టర్ గంధం విశ్వేశ్వరరావు, వబిలిశెట్టి వెంకటేశ్వరరావు, వబిలిశెట్టి శ్రీ వెంకటేశ్వర్లు, వబిలిశెట్టి కనకరాజు ఉన్నారు.

## పోర్టుపై సమీక్ష సమావేశం



**రామాయపట్నం పోర్టుపై జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు సమీక్ష** నిర్మాణ ప్రాంతంలో అధికారులతో సమావేశం బుధవారం నిర్వహించారు. పనుల పురోగతి, భూసేకరణపై ఆరాను తీశారు. డ్రెడ్జింగ్, బెర్త్ వర్క్స్, ఆన్ షోర్ వర్క్స్, రైల్వే లైన్ నిర్మాణ పనులు, రోడ్ వర్క్స్ తీరును పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు వివరించారు. ఈ సమావేశం లో కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ, పోర్టు స్పెషల్ కలెక్టర్ రాజశేఖర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పోర్టు విద్యుత్ పనులు బేష్

**ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు అభినందనలు!**

**కలెక్టర్ రాజాబాబు జిల్లా కలెక్టర్ రాజా బాబు**





**గుడ్లూరు క్రైంకౌంటర్ ప్రతినిధి**,మండలంలో రామాయపట్నం పోర్టు ,పోర్టుకు సంబంధించిన రీహబిటేషన్ కాలనీలలో కర్లపాలెం సాలిపేట లోప్రకాశం జిల్లా కలెక్టర్ రాజాబాబు బుధవారం సందర్శించారు .ఇందులోభాగంగా కర్లపాలెం సాలిపేట కాలనీలకు విద్యుత్ సదుపాయము కలిగించేందుకు ట్రాన్స్ఫార్మర్లు, కరెంటు లైన్లు చాలా భాగముగా పని చేశారని విద్యుత్ శాఖ డిపార్ట్మెంట్ కు సంబంధించిన జిల్లా సూపరెండెంట్ ఇంజనీరు కట్టా వెంకటేశ్వర్లు, గుడ్లూరు ఇన్చార్జి ఏఈ టి.మధుబాబు, తదితరులను ప్రత్యేక అభినందనలను ఆయన తెలియజేశారు.



## సమీక్ష సమావేశం

**ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,**ఢిల్లీలో పార్లమెంట్ హాల్ లో గృహ , పట్టణవ్యవహారాల కమిటీ చైర్మన్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో సమీక్షసమావేశంలో బుధవారం జరిగింది. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు, ఆయన అధికార ప్రతినిధులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబును కలిసిన ఒంగోలు ఎంపీ మాగుంట



**ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,**ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్ర బాబు నాయుడు ను బుధవారంఢిల్లీ పర్యటనలో భాగంగా ఢిల్లీ ఎయిర్ పోర్ట్ లో మర్యాదపూర్వకంగా కలిసిన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఇతర పార్లమెంట్ సభ్యులు కలిశారు.

## యాజమాన్య పద్ధతులను పాటించాలి!




**వలేటివారిపాలెం క్రైశీ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,** మండలంలోని చుండి రైతు సేవ కేంద్రం లో అమ్మపాలెం గ్రామములో పొలంపిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి కె వి శేషారెడ్డి బుధవారం నిర్వహించారు. అయన రైతులను ఉద్దేశిస్తూ గ్రామం లోని రైతులందరు రైతు సేవా కేంద్రం సిబ్బంది ద్వారా సాగు యాజమాన్య పద్ధతులలో మెళుకువలను తెలుసుకొని లాభసాటి వ్యవసాయం చేయాలనీ కోరారు.. స్థానిక రైతు వరి పంటను పరిశీలించి ఎరువుల యాజమాన్య పద్దతులపై తగు సూచనలను వివరించారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్, వ్యవసాయ సిబ్బంది రఘువీర్ యాదవ్, హరికృష్ణ రెడ్డి , ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా బౌల్డరింగ్ ఫెస్టివల్

**క్రైం కౌంటర్ న్యూస్ :** కుప్పం, జనవరి 7 కుప్పం నియోజకవర్గాన్ని పర్యాటక స్వర్గధామంగా మార్చడంలో భాగంగా కంగుందిలో నిర్వహిస్తున్న బౌల్డరింగ్ ఫెస్టివల్ అట్టహాసంగా సాగుతోంది. తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కూడలిలో గల కుప్పం నియోజకవర్గంలో ప్రముఖ చారిత్రక ప్రదేశాలు, ఆధ్యాత్మిక ఆరామాలు, గలగల పారే జలపాతాలు, ఆకాశాన్ని తాకే కొండలు... పుష్కలంగా ఉన్నాయి. ఇన్ని వనరులున్నా సరైన ప్రచారమూ, తగిన మౌలిక సదుపాయాలు, సన్నద్ధత లేకపోవడంతో కుప్పంపై పర్యాటకుల దృష్టి ఇంతవరకూ పడలేదు. ఈ లోపాన్ని సరిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పించారు. చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన కంగుంది గ్రామాన్ని కార్యక్షత్రంగా ఎంచుకున్నారు. కంగుంది దుర్గం పాదాల చెంత, మల్లేశ్వరస్వామిసన్నిధిలో బౌల్డరింగ్ ఫెస్టివల్‌కు కడా ఆధ్వర్యంలో మంగళవారం శ్రీకారం చుట్టారు. దుర్గానికి చెంతనే ఎదురుగా ఒక చిన్న గుట్టను ఎంచుకుని బౌల్డరింగ్ రింగ్‌ను ఏర్పాటు చేశారు. స్థానికులకు ఈ విషయంలో అనుభవం లేదు కాబట్టి తదేకం ఫౌండేషన్ ఫెస్టివల్ నిర్వహణ బాధ్యతను నిర్వహిస్తోంది. పర్వతారోహణ కార్యక్రమాన్ని, ర్యాప్లింగ్ క్రీడను కూడా ఈ ఫెస్టివల్‌లో చేర్చారు. ఎత్తైన కొండనుంచి జాలువారే జలపాతాల వెంట పైనుంచి కిందికి దిగడమనే సాహసోపేత క్రీడనే ర్యాప్లింగ్ అంటారు. చెలిమిచేను జలపాతం వద్ద బుధవారం కొంతమంది సాహసులు ఈ ర్యాప్లింగ్ క్రీడలో పాల్గొన్నారు. తదేకం ఫౌండేషన్ నిర్వహణలో కంగుందిలో ఏర్పాటు చేసిన హోమ్ స్టేలో దేశ,



విదేశాలనుంచి వచ్చిన పర్యాటక ప్రతినిధులు, క్రీడాసక్తి కలిగిన సాహసికులు సుమారు నెల రోజులనుంచి ఉంటున్నారు. వీరి ద్వారా తగినంత ఆదాయం కూడా సమకూరిందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కంగుందిలోని ఇళ్ల గోడలపై అందమైన చిత్రాలను చిత్రించి గ్రామానికి శోభను తీసుకువచ్చారు. రాక్ క్లైంబింగ్, వైల్ లైఫ్ నైట్ ట్రెక్స్, టెంటెడ్ క్యాంప్, బాన్ ఫైర్ అండ్ మ్యూజిక్, ఇండోర్ బౌల్డరింగ్ జిమ్, ఫ్లవర్ అండ్ కోకోనట్ ఫెస్ట్ వంటి ఈవెంట్లు బౌల్డరింగ్ ఫెస్టివల్‌తోపాటు కొనసాగుతున్నాయి. ఈనెల 11వ తేదీన ముగియనున్న బౌల్డరింగ్ ఫెస్ట్‌ను తిలకించేందుకు శుక్రవారం మంత్రులు రాంప్రసాద్ రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, కందుల దుర్గేశ్ వస్తారని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ పీఎస్.మునిరత్నం, రాజశేఖర్ తెలిపారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడం ద్వారా ఆదాయాన్ని, తద్వారా యువతకు క్రీడాసక్తితోపాటు ఉపాధి అవకాశాలను కల్పించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పించారని తెలిపారు. ఇందులో భాగంగానే బౌల్డరింగ్ ఫెస్ట్‌ను కంగుందిలో నిర్వహిస్తున్నారన్నారు.

# హోరాహోరీగా బండలాగుడు పోటీలు



క్రైం కౌంటర్ న్యూస్ : ఎమ్మిగనూరు, జనవరి 7 నీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా రైతు సంఘం ఆద్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్రాష్ట్ర ఎద్దుల బండలాగుడు పోటీలు పట్టణంలోని వీవర్స్ కాలనీ మైదానంలో హోరాహోరీగా సాగుతున్నాయి. బుధవారం నాలుగు పాలపళ్ల సైజు విభాగంలో 10 జతలు పాల్గొనగా, ఆరు పాలపళ్ల సైజు విభాగంలో 17 జతల ఎద్దులు పాల్గొన్నాయి. నాలుగు పాలపళ్ల సైజు విభాగంలో ప్రకాశం జిల్లా రాచర్ల మండలం ఆకువీడు కి చెందిన బూచిగారి విజయ్ లక్ష్మ నాయడు ఎద్దులు 5713.10 అడుగుల దూరాన్ని నిర్ణీత సమయంలో లాగి ప్రథమస్థానంలో నిలిచాయి. బాపట్ల జిల్లా పొంగనూరుకు చెందిన గొట్టిపాటి రవికుమార్ యూత్, కర్నూలు జిల్లా వెంకటగిరి గ్రామానికి చెందిన శేషాంక్ శ్రేయల ఎద్దులు 5700 అడుగుల దూరాన్ని లాగి ద్వితీయ స్థానంలోను, వైఎ?అబశ్రీశ్రీసఆర్ కడప జిల్లా చెన్నూరుకి చెందిన బొమ్మల సాయికుమార్‌రెడ్డికి చెందిన ఎద్దులు 5518.8అడుగుల దూరాన్నిలాగి తృతీయ స్థానంలోను, కడపజిల్లా వెల్లటూరు గ్రామానికి చెందిన ఇరగంరెడ్డి చంద్రారెడ్డి ఎద్దులు 5432.3 అడుగుల దూరాన్ని లాగి నాలుగో స్థానంలోను, నంద్యాల జిల్లా బేతంచర్లకు చెందిన మేకల భానూజి, ఆవుకు గ్రామానికి చెందిన సంగబాల ఆంథోనమ్మకు చెందిన ఎద్దులు 5288 అడుగుల దూరాన్ని లాగి ఐదో స్థానంలో నిలిచాయి.

5,100 అడుగుల దూరాన్ని లాగి..

ఆరుపాల పళ్ల సైజు విభాగం పోటీల్లో పాల్గొనేందుకు వివిధ ప్రాంతాల నుంచి 17 జతల ఎద్దులు పోటీలో పాల్గొన్నాయి. ఇందులో నంద్యాల జిల్లా ఎస్.కొత్తూరుకి చెందిన బీఆర్‌కే రెడ్డి వృషభాలు 5,100 అడుగుల దూరాన్ని లాగి ప్రథమ స్థానంలో నిలిచాయి. అదే రైతుకు చెందిన మరో జత ఎద్దులు 4,865 అడుగుల దూరాన్ని లాగి ద్వితీయ స్థానంలో నిలిచాయి. నంద్యాల జిల్లా బేతంచర్లకు చెందిన మేకల భానూజీ, కర్నూలు జిల్లా వెంకటగిరి గ్రామానికి చెందిన శేషాంక్ శ్రేయకు చెందిన ఎద్దులు 4,804 అడుగుల దూరాన్ని లాగి తృతీయ స్థానంలో నిలవగా సత్యసాయి జిల్లా బుల్లెట్‌పల్లి గ్రామానికి చెందిన బిచ్చిల భాస్కర్ రెడ్డి, బిచ్చుల ప్రియతం రెడ్డిల ఎద్దులు 4800 అడుగుల దూరాన్ని లాగి నాలుగో స్థానంలో నిలవగా కర్నూలు జిల్లా కోడుమూరు మండలం వెంకటగిరి గ్రామానికి చెందిన శేషాంక్ శ్రేయకు చెందిన ఎద్దులు 4700అడుగుల దూరాన్ని లాగి ఐదో స్థానంలో నిలిచాయి. ఈ పోటీలను తిలకించేందుకు ఎమ్మిగనూరుతో పాటు సమీప గ్రామాల నుంచి మహిళలు, రైతులు పెద్దఎత్తున తరలిరావటంతో వీవర్స్ కాలనీ మైదానం కళకళలాడింది. గోనెగండ్ల మండలం హెచ్ కైరవాడికి చెందిన కళాకారుడు ఉస్మాన్ తన మిమిక్రీతో జనాన్ని అలరించారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు బాస్కర్ల చంద్రశేఖర్, మార్కెట్ యార్డు చైర్మన్ మల్లయ్య, నిర్వాహకులు గుంటుపల్లి బాస్కర్, విరుపాక్ష రెడ్డి,మహేంద్రబాబు, చంద్రశేఖర్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, కడిమెట్ల చెన్నారెడ్డి పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# లంబసింగిలో స్ట్రాబెర్రీలను సేకరిస్తున్న గిరిజన మహిళలు

## లంబసింగి పరిసర ప్రాంతాల్లో పెరిగిన సాగు విస్తీర్ణం
## రైతులకు సిరుల పంట
## మార్కెట్‌లో హాట్‌కేకుల్లా అమ్మకం



చింతపల్లి, జనవరి 7 ఆంధ్ర కశ్మీర్ లంబసింగిలో ఈ ఏడాది స్ట్రాబెర్రీ దిగుబడి బాగా పెరిగింది. గత మూడేళ్లతో పోల్చుకుంటే ఈసారి స్ట్రాబెర్రీ దిగుబడులు రెట్టింపు వచ్చాయని రైతులు చెబుతున్నారు. స్ట్రాబెర్రీలో వింటర్‌డాన్ రకం మొక్కలు మంచి దిగుబడులను ఇచ్చాయని రైతులు తెలిపారు. ప్రస్తుతం లంబసింగి పరిసర ప్రాంతాల్లో రైతులు సుమారు 50 ఎకరాల్లో స్ట్రాబెర్రీ సాగు చేస్తున్నారు. ఉత్తర భారతదేశానికి పరిమితమైన అతిథి పంట స్ట్రాబెర్రీ ఆంధ్ర కశ్మీర్ లంబసింగిలో విరివిగా పండుతోంది. ఈ ఏడాది దిగుబడులు ఆశాజనకంగా ఉండడంతో పాటు మార్కెట్ లాభసాటిగా ఉండడంతో రైతులకు స్ట్రాబెర్రీ సిరులు కురిపిస్తోంది. లంబసింగి పరిసర ప్రాంతాల్లో ఈ ఏడాది సాగు విస్తీర్ణం సైతం పెరిగింది. మన దేశంలో మహారాష్ట్ర మహబలేశ్వర్, ఊటీ, హిమాచల్‌ప్రదేశ్‌తో పాటు పంజాబ్, హరియాణ ప్రాంతాల్లో మాత్రమే స్ట్రాబెర్రీ సాగు చేస్తున్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో కేవలం అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజన ప్రాంతంలో మాత్రమే ఇది పండుతుంది. గిరిజన రైతులు తొలి రోజుల్లో సంప్రదాయేతర పంటగా సాగును ప్రారంభించినప్పటికి ప్రస్తుతం లంబసింగిలో స్ట్రాబెర్రీ రబీ పంటల జాబితాలో స్థానాన్ని సొంతం చేసుకున్నది.

సుమారు 50 ఎకరాల్లో సాగు

స్ట్రాబెర్రీ సాగుకు జిల్లాలో గిరిజన ప్రాంత వాతావరణం, నేలలు అత్యంత అనుకూలమని 1995లో చింతపల్లి ఉద్యాన పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు పరిశోధనల ద్వారా నిర్ధారించారు. 2008లో చింతపల్లి మండలం లంబసింగికి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న గొందిపాకలు గ్రామంలో బౌడు కుశలవుడు ఉద్యాన పరిశోధన స్థానం శాస్త్రవేత్తల ప్రోత్సాహంతో స్ట్రాబెర్రీ సాగుకు సంకల్పించారు. పుణె నుంచి మొక్కలను దిగుమతి చేసుకుని ఎకరం విస్తీర్ణంలో స్ట్రాబెర్రీ సాగు చేపట్టాడు. కుశలవుడును ఆదర్శంగా తీసుకుని స్థానిక గిరిజన రైతులతో పాటు మైదాన ప్రాంతాలకు చెందిన రైతులు భూమిని లీజుకు తీసుకుని సాగు చేస్తున్నారు. ప్రస్తుతం లంబసింగి పరిసర ప్రాంతాల్లో సుమారు 50 ఎకరాల్లో స్ట్రాబెర్రీ సాగు చేపడుతున్నారు. ఈ ఏడాది స్ట్రాబెర్రీ దిగుబడులు భారీగా పెరిగాయి. తుఫాన్‌ల ప్రభావం పెద్దగా లేకపోవడం వల్ల పంటకు నష్టం కలగలేదు. గత మూడేళ్లతో పోల్చుకుంటే స్ట్రాబెర్రీ దిగుబడులు రెట్టింపు వచ్చాయని రైతులు చెబుతున్నారు.

హాట్‌కేకుల్లా అమ్మకం లంబసింగిలో స్ట్రాబెర్రీలు హాట్‌కేకుల్లా అమ్ముడైపోతున్నాయి. నవంబరు నుంచి లంబసింగిలో స్ట్రాబెర్రీ దిగుబడులు ప్రారంభమయ్యాయి. డిసెంబరు నుంచి అత్యధిక సంఖ్యలో దిగుబడులు వచ్చాయి. ఈ ఏడాది పర్యాటక సీజన్ ఆశాజనకంగా ఉంది. మైదాన ప్రాంతాలు, పొరుగు రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో పర్యాటకులు వస్తున్నారు. దీంతో పర్యాటకులు నేరుగా స్ట్రాబెర్రీ తోటలకు వెళ్లి తాజా పండ్లను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. దిగుబడుల్లో 90 శాతం స్థానికంగా అమ్ముడైపోతున్నాయి. కేవలం 10 శాతం పండ్లు మాత్రమే మైదాన ప్రాంతాలకు తరలించి విక్రయిస్తున్నారు. 200 గ్రాములు రూ.100 ధరకు రైతులు విక్రయిస్తున్నారు.

# జమ్మూ కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్..

## భద్రతా దళాలకు చిక్కిన ముగ్గురు జైషే ఉగ్రవాదులు!



క్రైం కౌంటర్ న్యూస్ : బుధవారం (జనవరి 7, 2026) జమ్మూ కాశ్మీర్‌లోని కథువా జిల్లాలోని బిల్లావర్‌లో భారత భద్రతా దళాలు ఉ జైష్-ఎ-మొహమ్మద్ (జీవీ) ఉగ్రవాదుల మధ్య భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. బిల్లావర్‌లోని ధను పరోల్ అడవుల్లో భారీ కాల్పులు జరుగుతున్నాయని భద్రతావర్గాల సమాచారం. ఈ ప్రాంతంలో ఉగ్రవాదులు ఉన్నట్లు సమాచారం అందడంతో భద్రతా దళాలు సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించాయి. ఈ సెర్చ్ ఆపరేషన్ సమయంలో, ఉగ్రవాదులు ఉ భద్రతా దళాలు ఒకరినొకరు ఎదుర్కొన్నారు. ఉగ్రవాదులు కాల్పులు జరిపారు.

ఉగ్రవాదులపై భారత భద్రతా దళాలు జరిపిన ఈ చర్య 2026లో జరిగిన మొదటి ప్రధాన ఎన్‌కౌంటర్‌గా భావిస్తున్నారు. ఈ ఉగ్రవాదులు మార్చి 26, 2025న నలుగురు కథువా పోలీసు సిబ్బందిని హతమార్చారు. గత తొమ్మిది నెలలుగా పరారీలో ఉన్నారు. ఉగ్రవాదుల గురించి భద్రతా దళాలకు సమాచారం అందినప్పుడు, సైన్యం మొత్తం ప్రాంతాన్ని చుట్టుముట్టి సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించింది. ఈ ఘటనలో ముగ్గురు జైష్-ఎ-మొహమ్మద్ ఉగ్రవాదులు చిక్కుకున్నట్లు భావిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఎన్‌కౌంటర్ కొనసాగుతోంది. బిల్లావర్‌లోని కహెూగ్ గ్రామంలో బుధవారం (జనవరి 07) సాయంత్రం ఎన్‌కౌంటర్ ప్రారంభమైందని తెలిపారు.

ఇదిలావుంటే, పాకిస్తాన్ ఉగ్రవాద సంస్థ జైష్-ఎ-మొహమ్మద్‌కు చెందిన గ్రవాదులు మార్చి 26, 2025న ఆకస్మిక దాడి చేశారు. ఈ ఉగ్రవాద దాడిలో నలుగురు జమ్మూ కాశ్మీర్ పోలీసు సిబ్బంది అమరులయ్యారు. అప్పటి నుండి, జమ్మూ కాశ్మీర్ పోలీసులు ఉ భద్రతా సంస్థలు ఈ పాకిస్తాన్ ఉగ్రవాదుల కోసం వెతుకుతున్నాయి. భద్రతా దళాల దృష్టిని తప్పించుకోవడానికి, జైషే ఉగ్రవాదులు నిరంతరం తమ స్థానాలను మారుస్తూ వచ్చారు. చివరికి బిల్లావర్, కథువా పరిసర ప్రాంతాలలోని దట్టమైన అడవులలో తమ స్థావరాన్ని ఏర్పాటు చేసుకున్నారు. తొమ్మిది నెలల నిరీక్షణ తర్వాత, ఉగ్రవాదులు చివరకు భద్రతా దళాలను తారసపడ్డారు.ఉగ్రవాదులను మట్టుబెట్టడానికి గ్రామానికి అదనపు బలగాలను పంపినట్లు అధికారులు తెలిపారు. నిఘా సమాచారం అందిన తర్వాత స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ (రూూ+), జవాఖీ సంయుక్త బృందం ఆ ప్రాంతంలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించింది. ఉగ్రవాదులు సెర్చింగ్ బృందంపై కాల్పులు జరపడంతో భద్రతా దళాలు ప్రతిదాడి చేశాయి. దీంతో ఎన్‌కౌంటర్ జరిగింది. రాత్రి చీకటి, దట్టమైన అడవులు ఉన్నప్పటికీ, భద్రతా దళాలు ఉగ్రవాదులను మట్టుబెట్టడానికి దృఢంగా నిశ్చయించుకున్నాయని భద్రతావర్గాలు తెలిపాయి.

# ఏయూ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ

## పరిశ్రమలకు అవసరమయ్యే
## సాఫ్ట్, సబ్జెక్ట్ స్కిల్స్ నేర్పించేలా కార్యాచరణ
## వినూత్న ఆలోచనలకు ప్రోత్సాహం
## ఎంటర్‌ప్రెన్యూర్‌గా ఎదగాలనుకుంటున్నవారికి సహకారం
## క్యాంపస్‌లో కెరీర్ ప్లానింగ్ అండ్
## డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు
## సీమెన్స్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్,
## ట్రైనింగ్ అండ్ ఎక్స్‌లెన్స్ సెంటర్ ఇందులో భాగమే
## ఒక డీన్, నలుగురు అసోసియేట్ డీన్లు,
## ఇద్దరు ప్లేస్‌మెంట్ ఆఫీసర్లతో టీమ్ ఏర్పాటు



క్రైం కౌంటర్ న్యూస్ , జనవరి 07 ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చేరిన విద్యార్థి ఉద్యోగంతో లేదా ఎంటర్‌ప్రెన్యూర్‌గా బయటకు వెళ్లాలన్న ఉద్దేశంతో అధికారులు ఇటీవల 'ఆ హబ్' ప్రాంగణంలో కెరీర్ ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్ (సీపీడీసీ)ను ఏర్పాటుచేశారు. దీని ద్వారా విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇవ్వడంతోపాటు వారి ఆలోచనలను గుర్తించి ప్రోత్సహించనున్నారు. శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న నేపథ్యంలో భవిష్యత్తుఅవసరాలను దృష్టిలో పెట్టుకుని వర్సిటీ అధికారులు ఈ సెంటర్‌కు శ్రీకారం చుట్టారు.

విద్యార్థులకు అవసరమైన నైపుణ్య శిక్షణను తొలి ఏడాది నుంచే ఈ సెంటర్ ద్వారా అందిస్తారు. అలాగే, విద్యార్థుల్లో ఉన్న విభిన్న ప్రతిభా పాటవాలను గుర్తించి ఎదగడానికి అవసరమైన సహకారాన్ని అందించనున్నారు. ఇందుకోసం ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు చేసుకోనున్నారు. పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలతోపాటు సాఫ్ట్ స్కిల్స్, సబ్జెక్ట్ స్కిల్స్ నేర్పించేలా కార్యాచరణ రూపొందించారు. అలాగే వినూత్నమైన ఆవిష్కరణలు చేసే విద్యార్థులకు మెంటారింగ్ చేయడం, ఉత్పత్తి చేసే స్థాయికి తీసుకువెళ్లేందుకు అవసరమైన ఆర్థిక, ఇతర సహకారాన్ని ఈ కేంద్రం ద్వారా అందించనున్నారు.

తొలి ఏడాది నుంచే కార్యాచరణ

వర్సిటీలో చేరే విద్యార్థుల ఆసక్తి, అభిరుచులను తొలి ఏడాదిలోనే సీపీడీసీ సెంటర్ అధికారులు తెలుసుకుంటారు. సీపీడీసీ సెంటర్‌కు సహకారాన్ని అందించడంతోపాటు విద్యార్థులకు అందించాల్సిన శిక్షణ, మెంటారింగ్‌కు సంబంధించిన సమాచారాన్ని అందించేందుకు ప్రతి డిపార్టుమెంట్‌లో ఫ్యాకల్టీ, స్టూడెంట్ కో-ఆర్డినేటర్ ఉంటారు. వీరి నియామక ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతోంది. వీరు ఆయా డిపార్టుమెంట్‌లలో ఉండే విద్యార్థుల నైపుణ్యాల పట్ల ఒక అవగాహనకు వచ్చిన తరువాత వారికి అందించాల్సిన శిక్షణ వివరాలను సీపీడీసీ సెంటర్ అధికారులకు తెలియజేస్తారు. వారికి విడతల వారీగా శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తారు. విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు పరిశ్రమలతో ఒప్పందాలు చేసుకోబోతున్నారు. ఇప్పటికే కొన్ని కీలక సంస్థలతో ఎంవోయూలు చేసుకున్నట్టు చెబుతున్నారు.

ఒకే గొడుగు కిందకు..

ప్రస్తుతం వర్సిటీలో ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ సెంటర్, సీమెన్స్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ (నైపుణ్య శిక్షణ కేంద్రం), ఆ హబ్ (వినూత్న ఆవిష్క రణలను ప్రోత్సహించి సహకారాన్ని అందించే కేంద్రం) ఉన్నాయి. వీటితోపాటు మరికొన్ని ల్యాబ్‌లు ఉన్నాయి. ఇవన్నీ విద్యార్థులకు అవసర మైన సహకారాన్ని అందిస్తూ వస్తున్నాయి. ఇవన్నీ, వేర్వేరుగా ఇప్పటి వరకూ కార్యకలా పాలను నిర్వహిస్తూ వస్తున్నాయి. అయితే, వీట న్నింటినీ ఇప్పుడు వర్సిటీ అధికారులు సీపీడీసీ కిందకు తీసుకువచ్చారు. కెరీర్ ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్ ఆధ్వర్యంలోనే ఇవన్నీ కార్యకలాపాలను నిర్వహిస్తాయి. దీనివల్ల విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలను కల్పించేందుకు అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. సీపీడీసీ సెంటర్‌కు ఒక డీన్‌ను, మరో నలుగురు అసోసియేట్ డీన్లను అధికారులు నియమించారు. అలాగే, ఇద్దరు ప్లేస్‌మెంట్ ఆఫీసర్లు ఉంటారు. విద్యార్థులకు నైపుణ్యాలను మెరుగుపరచడం ద్వారా ఉద్యోగ అవకాశాలను పెంచే ఉద్దేశంతోనే ఈ సెంటర్‌ను ఏర్పాటుచేశామని డీన్ ప్రొఫెసర్ వజీర్ మహమూద్ తెలిపారు. ఇప్పటికే కొన్ని సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నట్టు ఆయన వెల్లడించారు. వెస్ట్రన్ ఆస్ట్రేలియాతో కొద్దిరోజుల కిందట ఒప్పందం చేసుకున్నామని, ఇది ఫ్యాకల్టీకి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

# అప్పన్న హుండీల ఆదాయం రూ.1.08 కోట్లు



క్రైం కౌంటర్ న్యూస్ , జనవరి 07 వరాహ లక్ష్మనృసింహస్వామికి గత 14 రోజుల్లో భక్తులు హుండీల్లో సమర్పించిన కానుకల ద్వారా సుమారు రూ.1.08 కోట్ల ఆదాయం సమకూరింది. దేవస్థానం కార్యనిర్వాహణాధికారి నున్న సుజాత ఆధ్వర్యంలో సిబ్బంది సింహగిరిపై పరకామణి కేంద్రంలో బుధవారం హుండీల లెక్కింపు చేపట్టారు. రూ.1,08,36,662 కోట్లు నగదు రూపంలో లభించగా, ఆభరణాల రూపంలో స్వర్ణం 21.65 గ్రాములు, 5.6 కిలోల రజతం సమకూరాయి అలాగే 91 యూఎస్‌ఏ డాలర్లు, 520 యూఏఈ ధీరమ్స్, భూటాన్, ఒమన్, నేపాల్, ఖతార్, న్యూజిలాండ్, మలేషియా, తదితర దేశాలకు చెందిన కరెన్సీ కూడా ఖజానాకు చేరింది.

# సినిమా




## పెళ్లి కాకుండానే ఇద్దరు పిల్లలకు తల్లిగా..

కన్నడ నాటకు చెందిన శ్రీలీల ఇప్పుడు పాన్ ఇండియా స్టార్ గా వెలిగిపోతోంది. ప్రస్తుతం తెలుగుతో పాటు తమిళ్, హిందీ సినిమాలతో బిజీ బిజీగా ఉంటోంది అందాల తార. జయాపజయాలతో సంబంధం లేకుండా స్టార్ హీరోల సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంటోంది. అద్భుతమైన నటిగా, డ్యాన్సర్ గా మంచి గుర్తింపు తెచ్చుకున్న శ్రీలీల గొప్ప మనసున్న అమ్మాయి అని కూడా చెప్పవచ్చు. ఎందుకంటే ఆమె ఇద్దరు పిల్లలను దత్తత తీసుకుని వారి బాగోగులను చూసుకుంటోంది. శ్రీలీల కొన్ని సంవత్సరాల క్రితం ఇద్దరు పిల్లలను దత్తత తీసుకుంది. కొన్ని నెలల క్రితం ఆమె మరో అమ్మాయిని కూడా దత్తత తీసుకున్నట్లు ప్రచారం జరిగింది. అయితే శ్రీలీల ఎప్పుడూ ఈ పిల్లల గురించి పెద్దగా మాట్లాడిన దాఖాలాలు లేవు. అయితే, ఆమె నటించిన లేటెస్ట్ సినిమా 'పరాశక్తి' ప్రమోషన్ కోసం ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో దత్తత పిల్లల విషయంపై కొన్ని ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.

'నేను పిల్లలను దత్తత తీసుకోవడానికి కారణం ఒక సినిమా దర్శకుడు. కన్నడలో ఒక సినిమా చేసేటప్పుడు దర్శకుడు నన్ను ఒక అనాథశ్రమానికి తీసుకెళ్లాడు. అక్కడి పిల్లలు నాకు బాగా దగ్గరయ్యారు. వీలు కుదిరినప్పుడల్లా అక్కడకు వెళ్లి పిల్లలతో సరదాగా గడిపేదాన్ని. అదే సమయంలో అక్కడ ఉండే ఇద్దరు పిల్లలను దత్తత తీసుకున్నాను. కానీ ఈ విషయాన్ని చాలా సీక్రెట్ గా ఉంచాను. అయితే ఆ అనాథశ్రమం నిర్వాహకులు దీన్ని గోప్యంగా ఉంచడం దేనికి? మీరు బయటకు చెప్తేనే మిమ్మల్ని చూసి ఇంకో నలుగురైనా ముందుకొస్తారు అన్నారు. వారి మాటలు నిజమేనని పించాయి. నేనేదో గొప్ప చేశానని చెప్పడం లేదు కానీ జనాలు కూడా ఆ దిశగా ఆలోచిస్తే బాగుంటుంది. పిల్లల ప్రస్తావన వస్తే నాకు నోటి వెంట మాటలు రావు. వాళ్లు నాతో ఉంటే బాగుండేదనిపిస్తుంది. నాతో కలిసుండకపోయినా నేను వారిని బాగా చూసుకుంటున్నాను. నా తల్లి నన్నెంతగా ప్రేమిస్తుందో.. అదే ప్రేమను ఆ పిల్లలకు పంచుతున్నాను' అని శ్రీలల ఎమోషనల్ గా చెప్పుకొచ్చింది.శ్రీలీల 2022లో గురు, శోభిత అనే ఇద్దరు అనాథ దివ్యాంగ పిల్లలను దత్తత తీసుకుంది. ఆ మధ్యన తన పుట్టిన రోజు సందర్భంగా మరో అమ్మాయిని దత్తత తీసుకుందని ప్రచారం జరిగింది. అయితే ఆ చిన్నారి తన మేనకోడలు అని శ్రీలీల క్లారిటీ ఇచ్చింది.





## ఫైబర్ మాక్సింగ్ అంటే ఏమిటి?

అతి సర్వత్ర వర్జయేత్ అన్నట్లుగా.. ఏదైనా హద్దు దాటితే అది అమృతంలా కాకుండా విషంలా మారుతుంది. పీచు పదార్థాల విషయంలోనూ ఇదే జరుగుతోంది. గట్ ఆరోగ్యం కోసం అతిగా ఫైబర్ తీసుకోవడం వల్ల ప్రయోజనాల కంటే నష్టాలే ఎక్కువగా ఉంటాయని తాజా పరిశోధనలు హెచ్చరిస్తున్నాయి. అసలు రోజుకు ఎంత ఫైబర్ తీసుకోవాలో, ఫైబర్ మాక్సింగ్ వల్ల వచ్చే అనర్థాలేంటో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.

ఎవరికి ఎంత ఫైబర్ అవసరం?


నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ ప్రకారం, వయస్సును బట్టి మనం తీసుకునే ఫైబర్ పరిమాణం మారుతుండాలి. పెద్దలు రోజువారీ ఆహారంలో సుమారు 30 గ్రాముల పీచు పదార్థం ఉండేలా చూసుకోవాలి. 15 ఏళ్లలోపు పిల్లలకు 20 గ్రాములు, మూడేళ్లలోపు చిన్నారులకు కేవలం 15 గ్రాముల ఫైబర్ సరిపోతుంది. అంతకంటే ఎక్కువ తీసుకుంటే శరీరంలోని సున్నితమైన జీర్ణ వ్యవస్థపై తీవ్రమైన ఒత్తిడి పడుతుంది.

అతిగా పీచు పదార్థాలు తీసుకోవడం వల్ల పేగుల్లో చికాకు కలగడం, కడుపు బిగుతుగా ఉండటం వంటి ఇబ్బందులు ఎదురవుతాయి. ముఖ్యంగా ఫైబర్ ఎక్కువైనప్పుడు తగినంత నీరు తాగకపోతే మలబద్ధకం సమస్య మరింత జటిలమవుతుంది. అంతేకాకుండా, ఆహారంలోని క్యాల్షియం, ఐరన్, జింక్ వంటి కీలక పోషకాలను శరీరం గ్రహించకుండా ఈ ఫైబర్ అడ్డుకుంటుంది. దీనివల్ల బరువు విపరీతంగా తగ్గడంతో పాటు పేగుల్లో అడ్డంకులు కూడా ఏర్పడే ప్రమాదం ఉంది.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

ఫైబర్ మాక్సింగ్ డైట్ పాటించేవారు కొన్ని ముఖ్యమైన సూచనలు పాటించడం అవసరం. ఒకేసారి కాకుండా ఆహారంలో ఫైబర్ పరిమాణాన్ని క్రమంగా పెంచుకుంటూ పోవాలి. అప్పుడే జీర్ణాశయం ఆ మార్పుకు అలవాటు పడుతుంది. పీచు పదార్థాలు తీసుకున్నప్పుడు ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి. లేకపోతే కడుపులో తిమ్మిర్లు వచ్చే అవకాశం ఉంటుంది.

కృత్రిమ ఫైబర్ పౌడర్లకు బదులుగా పండ్లు, కూరగాయలు, చిక్కుళ్లు, తృణధాన్యాలను ఎంచుకోవాలి. విభిన్న రకాల ఫైబర్లు అందాలంటే మొక్కల ఆధారిత ఆహారాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. పెరుగులో విత్తనాలు వేసుకోవడం లేదా సలాడ్స్ తీసుకోవడం మంచి పద్ధతి. పీచు పదార్థాలు ఆరోగ్యంపై సానుకూల ప్రభావం చూపుతాయనేది నిజం. కానీ వాటిని పరిమితికి లోబడి తీసుకున్నప్పుడే ఆ ప్రయోజనాలు లభిస్తాయి. గట్ ఆరోగ్యం పేరుతో చేసే ప్రయోగాలు ప్రాణాల మీదకు రాకుండా జాగ్రత్త పడటం ముఖ్యం.



## చింతపండు తినే అలవాటు మీకూ ఉందా?

ప్రతి ఇంటి వంటగదిలో వంటకు ఉపయోగించే రకరకాల పదార్థాలు ఉంటాయి. ఇందులో చింతపండు ఒకటి. చాలా మందికి ఈ పేరు వినగానే నోరు ఊరడం సహజం. పుల్లని, తీపి కలగలిసిన రుచితో ఉండే చింతపండు వంటలకు దట్టిస్తే తినడానికి రుచికరంగా ఉండటమే కాకుండా ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తుంది. చింతపండును సాధారణంగా దాని వాసన, రుచి కోసం పలు వంటలలో ఉపయోగిస్తాం. వంటల్లో కాకుండా కొంతమందికి చింతపండు పచ్చిగానే తినడం మహా ఇష్టం. అసలు చింతపండు తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇక్కడ తెలుసుకుందాం..

చింతపండులో యాంటీఆక్సిడెంట్లు, ఫైటోకెమికల్స్, విటమిన్లు ఞా, జ, జు, ఖ, దీ6, మెగ్నీషియం, భాస్వరం, కాల్షియం, ప్రోటీన్ వంటి ముఖ్యమైన పోషకాలు దండిగా ఉంటాయి. ఇవి శరీరాన్ని వివిధ ఆరోగ్య సమస్యల నుంచి రక్షించడంలో సహాయపడతాయి. చింతపండు తినడం వల్ల చర్మ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. బరువు తగ్గడంలోనూ ఉపయోగపడుతుంది. తద్వారా రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

రక్తపోటు నియంత్రణ

చింతపండులో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. బలమైన రోగనిరోధక వ్యవస్థ శరీరాన్ని అన్ని కాలాల్లో ఇన్ఫెక్షన్ల నుంచి రక్షించడంలో సహాయపడుతుంది. కానీ దాని వినియోగం ఎల్లప్పుడూ మితంగానే ఉండాలి. ముఖ్యంగా పీరియడ్స్ సమయంలో మహిళలు అనుభవించే అసౌకర్యానికి చింతపండు ఎంతో మేలు చేస్తుంది. ఇది ఋతు తిమ్మిరి నుంచి ఉపశమనం పొందడంలో, శరీరంలో కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో, కొలెస్ట్రాల్‌ను పెంచడంలో సహాయపడుతుంది. అంతేకాదు ఇది రక్తపోటు, హృదయ స్పందన రేటును నియంత్రించడంలో, శరీర ద్రవాలను సమతుల్యం చేయడంలో కూడా ఉపయోగపడుతుంది.

చర్మ ఆరోగ్యం

మొటిమలకు చింతపండు నీరు దివ్యౌషధం. ఇది చర్మంపై ముడతలు, మచ్చలను తొలగిస్తుంది. చిన్న గాయాలు, కాలిన గాయాల వల్ల కలిగే మచ్చలను తొలగించడంలో ఇది సహాయపడుతుంది. ఇది జుట్టును ఆరోగ్యంగా, బలంగా ఉంచడంలో కూడా సహాయపడుతుంది. అయితే దీనిని మితంగా తీసుకోవడం వల్ల మాత్రమే ప్రయోజనాలు పొందొచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

## సిక్సులతో విరుచుకుపడ్డ వైభవ్ సూర్యవంశీ.

ఇటీవల విజయ్ హజారే ట్రోఫీ 2025-26, అండర్ 19 ఆసియా కప్‌లో అద్భుత ప్రదర్శన చేసిన టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ.. దక్షిణాఫ్రికాతో జరుగుతున్న అండర్ 19 వన్డేలో కూడా కొనసాగిస్తున్నాడు. దక్షిణాఫ్రికాతో మూడు యూత్ వన్డే సిరీస్‌లో భాగంగా బెనోని వేదికగా జరిగిన మూడో మ్యాచ్‌లో మరో సెంచరీ బాదాడు. 74 బంతుల్లో 9 ఫోర్లు, 10 సిక్సులతో 127 పరుగులు చేశాడు. మరో ఓపెనర్ అరోన్ జార్జ్‌తో కలిసి 227 పరుగులు భాగస్వామ్యం నెలకొల్పాడు. అంతకుముందు జరిగిన రెండో యూత్ వన్డేలో.. కేవలం 15 బంతుల్లోనే హాఫ్ సెంచరీ బాది.. యూత్ వన్డే చరిత్రలో అత్యంత వేగంగా అర్ధ శకతం సాధించిన ప్లేయర్‌గా నిలిచాడు వైభవ్ సూర్యవంశీ.

భారత యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఫార్మాట్ అనే తేడా లేకుండా చెలరేగిపోతున్నాడు. ఆయుశ్ మాత్రే దూరమవడంతో దక్షిణాఫ్రికా సిరీస్‌లో భారత్ జట్టు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. కాగా, బుధవారం (జనవరి 7) జరిగిన మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు.. ఓపెనర్లు ఆరోన్ జార్జ్ (118), వైభవ్ సూర్యవంశీ (127) మంచి స్టార్ట్ ఇచ్చారు. సౌతాఫ్రికా బౌలర్లను ఒక ఆట ఆడుకున్నారు. జార్జ్ ఫోర్లతో పరుగుల వరద పారించగా.. వైభవ్ సూర్యవంశీ సిక్సులతో విరుచుకుపడ్డాడు. ఫోర్ల కంటే ఎక్కువగా సిక్సులే బాదాడు ఈ చిచ్చరపిడుగు.

ఓపెనర్లు ఇద్దరు పెవిలియన్ చేరడంతో.. బరిలోకి దిగిన వేదాంత్ త్రివేది (34) కాస్త నిలకడగా ఆడాడు. ఈ క్రమంలో మైకెల్ బౌలింగ్‌లో క్యాచ్ ఇచ్చి డగౌట్‌కు చేరాడు. ఆ తర్వాత వచ్చిన హర్వన్ష్ పనగరియా (2) రనౌట్ అయ్యాడు. 40 ఓవర్లలే నాలుగు వికెట్లు కోల్పోయి 304 పరుగులు చేసింది టీమ్ఇండియా. ఈ సిరీస్‌లో ఇప్పటికే 2-0 తేడాతో భారత్ అధిక్యంలో ఉంది. కాగా, ఈ సిరీస్ అటు దక్షిణాఫ్రికాతో పాటు భారత్‌కు.. త్వరలో జరగబోయే సన్నాహకంగా ఉపయోగపడుతున్నాయి. జింబాబ్వే, నమీబియా వేదికగా జనవరి 15 నుంచి అండర్ 19 వరల్డ్ కప్ ప్రారంభం కానుంది. మరోవైపు, ఇటీవలి కాలంలో వైభవ్ సూర్యవంశీ ప్రతి రెండు, మూడు ఇన్నింగ్స్‌లకు ఒక సుడిగాలి అర్ధ శతకం లేదా సెంచరీ నమోదు చేస్తున్నాడు. ఇప్పటికే ఈ యువ సంచనలం పలు రికార్డులు బద్దలుకొట్టాడు. ఇటీవల కాలంలో వైభవ్ సూర్యవంశీ సృష్టించిన రికార్డులు ఇవే.

వైభవ్ సూర్యవంశీ రికార్డులు ఇవే..

అతి పిన్న వయస్కుడైన ఐపీఎల్ ప్లేయర్

(14 ఏళ్ల వయసులో)సెంచరీ చేసిన అతి పిన్న వయస్కుడు. (పురుషుల లిస్ట్-ఏ క్రికెట్, ఐపీఎల్)

లిస్ట్-ఏ క్రికెట్‌లో అత్యంత వేగవంతమైన 150

టీ20 సెంచరీ చేసిన అతి పిన్న వయస్కుడు

యూత్ క్రికెట్‌లో అత్యంత వేగంగా సెంచరీ చేసిన భారతీయుడు (టెస్టుల్లో 58 బంతుల్లో, వన్డేల్లో 52 బంతుల్లో)

అండర్ 19లో సెంచరీ చేసిన అతి పిన్న కెప్టెన్



## న్యూజిలాండ్ సిరీస్‌కు శ్రేయాస్ అయ్యర్ ఫుల్ ఫిట్

టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయాస్ అయ్యర్ ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో గాయపడిన విషయంతో తెలిసిందే. దీంతో అతడు బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్‌లో చేరాడు. ఫిట్‌నెస్ సాధించి త్వరగానే బయటకు వస్తాడనుకున్నా.. గాయం తీవ్రతతో అది జరగలేదు. ఈ నేపథ్యంలో ఇంకా ఒక మ్యాచ్ సిములేషన్ మిగిలి ఉండగానే న్యూజిలాండ్‌తో జరిగే వన్డే సిరీస్‌కు శ్రేయాస్ అయ్యర్‌ను ఎంపిక చేసింది బీసీసీఐ. అయితే తమ ఫిట్‌నెస్ క్లియరెన్స్‌కు అనుగుణంగా అయ్యర్ ఎంపిక ఉంటుందని బీసీసీఐ అప్పుడు పేర్కొంది. దాని ప్రకారమే తాజాగా ఈ స్టార్ బ్యాటర్ ఫిట్‌నెస్ క్లియరెన్స్ పొందాడు. అతను పూర్తి ఫిట్‌గా ఉండి ఆడటానికి సిద్ధంగా ఉన్నాడు. ఈ మేరకు బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ) హెడ్ వీవీఎస్ లక్ష్మణ్ స్వయంగా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌కు లేఖ రాసినట్లు.. శ్రేయాస్ అయ్యర్ ఫిట్‌నెస్ క్లియరెన్స్ గురించి తెలియజేసినట్లు సమాచారం. కాగా, బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ నుంచి శ్రేయాస్ అయ్యర్‌కు ఫిట్‌నెస్ క్లియరెన్స్ వచ్చిన నేపథ్యంలో.. ఈ స్టార్ బ్యాటర్ జనవరి 11వ తేదీ నుంచి ప్రారంభం కానున్న న్యూజిలాండ్‌తో జరగబోయే వన్డే సిరీస్‌లో పాల్గొనడానికి అనుమతి పొందినట్లు సమాచారం. కాగా, శ్రేయాస్ అయ్యర్ గాయం నుంచి కోలుకుంటున్న సమయంలో.. దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్ కోసం భారత జట్టు ప్లేయింగ్ ఎలెవన్‌లో రుతురాజ్ గైక్వాడ్ పేరును అనుకుంది బీసీసీఐ. అయ్యర్ ఫిట్‌నెస్ సాధించకపోతే రుతురాజ్‌ను ఆడించాలని అనుకున్నారు. అయితే అయ్యర్ జట్టులోకి తిరిగి రావడంతో.. తుది జట్టులో గైక్వాడ్ ఉండే అవకాశం లేదు. దక్షిణాఫ్రికా సిరీస్‌లో రాణించినప్పటికీ ఆ బ్యాటర్ ఛాన్స్ మిస్ అయ్యాడు. దీంతో శ్రేయాస్ అయ్యర్ 4వ స్థానంలో బరిలోకి దిగ్గే అవకాశం ఉంది.



Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H.No. 1-94, Nekunampuram, Pokur, Prakasam, Andhra Pradesh - 523113. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com